# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-07-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్ర దాడికి పాల్పడిన కీలక నిందితులు హతమైయ్యారని అని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వెల్లడించారు.**

2. **రాష్ట్రంలో కృతిమమేధ పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ పారిశ్రామికవేత్తలను కోరారు.**

3. **నిస్సార్ ఉపగ్రహాన్ని షార్ కేంద్రం నుంచి రేపు ప్రయోగించనున్నామని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు**

4. **వరద జలాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**

5. **పులుల సంతతిని పరిరక్షించి, వాటిని పెంపొందించే లక్ష్యంతో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ఈరోజు నిర్వహిస్తున్నారు.**

=========================

జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్ర దాడికి పాల్పడిన కీలక నిందితులు హతమైయ్యారని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా తెలిపారు. లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై జరుగుతున్న చర్చలో ఈ రోజు ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రతా బలగాలు, జమ్ముకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన "ఆపరేషన్ మహాదేవ్ " ద్వారా భారత సైనికులు నిన్న ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చారని చెప్పారు.ఇందులో పహల్గాం దాడి కీలక నిందితుడు సులేమాన్ సహా ముగ్గురు నిందితులు చనిపోయారని అమిత్ షా పేర్కొంటూ,

వాయిస్ 31 సెకన్లు

-------------------------

రాష్ట్రంలో కృతిమమేధ- ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఈ రోజు సింగపూర్ ఏఐ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతోసింగపూర్ ఏఐ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి మాడ్యూల్స్ అమలు చేయాలని ప్రతిపాదించారు.

-------------------------

విశాఖపట్నంలో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రెన్స్‌ను కోరారు. సింగపూర్ లో పర్యటిస్తున్న మంత్రి పలు సంస్థల ప్రతినిధులతో ఈ రోజు సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ, గూగుల్ క్లౌడ్ డైరక్టర్ విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేశామని, సాధ్యమైనంత త్వరగా డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. గూగుల్ క్లౌడ్, సర్వర్ సరఫరాదారు, మరమ్మతు, నిర్వహణ వంటి సేవలకు గ్లోబల్ హబ్‌గా రాష్ట్రాని ఉపయోగించుకోవచ్చని మంత్రి సూచించారు.

---------------------------

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ –ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ఈ రోజు దర్శించుకున్నారు. అనంతరం ఆయన ఆలయం వెలుపల పాత్రికేయులతో మాట్లాడుతూ.. నిస్సార్ ఉపగ్రహాన్ని రేపు షార్ కేంద్రాంగా ప్రయోగించనున్నామని తెలిపారు. ఇందులో రెండు ముఖ్యమైన పేలోడ్స్ ఉంటాయని ఈ ఉపగ్రహాన్ని ఇస్రో – నాసా సంయుక్తంగా రూపొందించాయని. చెప్పారు. భూ ఉపరితల పరిశీలన, విపత్తుల హెచ్చరికల వంటి వాటికి శాటిలైట్ ఉపయోగపడనుందని తెలియజేస్తూ,

వాయిస్ 37 సెకన్లు

---------------------------

సముద్రంలోకి వృథాగా వెళ్లే వరద జలాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 302 టీఎంసీలకు చేరుకోవటడంతో నాగార్జున సాగర్ గేట్లు ఎత్తి నీటిని ఈ రోజు విడుదల చేశారని చెప్పారు. 18 ఏళ్ల తర్వాత నెల ముందుగానే నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారని తెలిపారు. రాష్ట్రంలో పంటలకు సాగునీటిని అందించేలా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

---------------------------

జాతీయ విద్యా విధానం 2020 ఈ రోజుతో 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. భారతదేశాన్ని విజ్ఞాన శక్తిగా మార్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా 2020 జులై 29 న జాతీయ విద్యావిధానాన్ని అమలులోకి తీసుకువచ్చారు. దీని పై మరిన్ని వివరాలను ఇప్పుడు విందాం

వాయిస్ 38 సెకన్స్

---------------------------

రాష్ట్రంలో ఉన్న సంతానోత్పత్తి కేంద్రాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సంతానోత్పత్తి కేంద్రం అక్రమాల నేపథ్యంలో దీనిపై మంత్రి స్పందిస్తూ ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్న సంతానోత్పత్తి కేంద్రాల అనుమతి, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి వంటి వివరాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నిర్వహణ నియమాల మేరకు పనిచేసే కేంద్రాల పనితీరును వైద్యాధికారులు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

---------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు లాభాలలో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 44 పాయింట్ల లాభం తో 80 వేల 997 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 25 పాయింట్ల లాభం తో 24 వేల 706 వద్ద ట్రేడవుతోంది.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పడమటి దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్ నారాయణ తెలియజేస్తూ...

వాయిస్..20 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని కోటి తీర్థం, తూర్పు కంభంపాడు గ్రామలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేశామని చెప్పారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నామని తెలిపారు.

---------------------------

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరడంతో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద 10.9 అడుగులమేర వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో బ్యారేజ్ 175 గేట్ల నుండి 6 లక్షల 890 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే గోదావరి డెల్టాలోని మూడు కాలువలకు వ్యవసాయ అవసరాల కోసం 12 వేల 100 క్యూసెక్కుల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

---------------------------

ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల కోసం అన్ని బీసీ హాస్టళ్ల లోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడు రోజులపాటు ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.విధ్యార్థుల ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన వెంటనే ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నామన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు.

=====================